# కథలో కథ

"ఏమండీ! ఆ పెద్దలైటు తీసేస్తారా మీకు పుణ్యముంటుంది" అంటుంది దీనాతి దీనంగా సరలక్ష్మి పెళ్లయాక.

ఉండవోయి రాస్తూ హాయో యుప్పుడు నాలాంటి కష్టాల్లోంచి బయట పడుతున్నాడు. అంటాడు రచయిత హరిభూషణరావు

అబ్బ! కళ్లు మండిపోతున్నాయండి అంత పెద్దలైటు వేసుకుని అన్నేసి పేజీల కథలు రాయకపోతేనేమా ?

మండిపోవటం మేసి మళ్లీ రచనలో నిమగ్నుడయి పోతాడు — హరి.

చాలా ప్రతిభవుంది రచనలో ముందు ముందు గొప్పకథలు . రాస్తాడా కుర్రాడు అంటాడు ఒకాయన ప్రక్కనున్న మరోఆయనతో కాఫీ హోటల్లో కూర్చుని కాఫీ త్రాగుతూ మరో చేత్తో వారపత్రిక పట్టుకుని చదువుతూ.

హరిగారు వ్రాసిన కథని గురించే విరా రంటాడు అబ్బ! ఆయన యింతవా చదువుతాడని మొదటి రచన చదవగానే అనుకున్నా ఆయనిల్లు మాయింటి ప్రక్కనే ఎప్పుడూ ఏదో చదువుతూనే వుంటాడు అని రెండో ఆయన గర్వంగా కోసేస్తాడు

ఒరే భూషిగా! నువ్వింతవాడవవుతావని కలలో కూడా అనుకోలేదురా! ఎప్పుడూ డబ్బులన్నీ సినిమాలకి, పుస్తకాలకి తగలేస్తావని యిదయి పోయేదాన్నిగాని నువ్విన్ని గొప్ప ఆలోచన్లు చేస్తున్నావని, మందబుద్ధికి యిన్నేళటి వరకు తోచ లేదుకదా విరా మామయ్యకు తెలియనివ్వకు — ఇదిగో యిరా పది తీసుకుని ఏమైనా కొనుక్కో అంటుంది అత్తయ్య తన ఫోటో పేపర్లో పడిన నాడు.

"అరే భూషి — యింకా అక్కడ కూర్చుని ఏమిట్రా ఆలోచన్లు అట్లా బజారుకెళ్లి ఓ అరమూట బియ్యం పట్టించుకు రాకూడదురా అంటూ గర్జించేడు సాంబం మామయ్య లోపలకి వస్తూనే.

భూషి అనబడి హరిభూషణ్— లేక హరి భూషణరావు లేక హరి యీజీచైర్‌లోపరుండి సుందరమైన స్వప్నాలు కంటూన్నవాడు కాస్త వులిక్కిపడి లేచి .నిలబడి

"రేపు పొద్దున్నే వెళ్తా మామయ్యా! ఇందా కనే చీకటి పడిపోయింది చూడు" అన్నాడు.

సరే రేపన్నా వెళ్లు. ఒరేయ్ అయినా అస్త మానం అట్లా కుర్చీకి అంటుకుపోయి ఏమిటిరా "నిన్నటినుంచి ఒకటే ఆలోచించేస్తున్నావ్" అన్నాడు సాంబం మామయ్య భూషి లేక హరి భూషన్ ఖాళీచేసిన కుర్చీలో చతికిలబడి లంక పొగాకు చుట్ట ముట్టించి.

హరిభూషణరావు ఎలియాస్ భూషిగాడిండి మధ్య ఓ బ్రహ్మాండమైన ఆలోచన పట్టుకుని వేధిస్తూంది ఆ ఆలోచనని బయట పెట్టడానికి యింతకంటె సుసమయం మరి రాదని నిర్ణయం చేసుకున్నటువంటి వాడయి

"లతా మంగేష్కర్ పాట విన్నాక సంగీతం

## "శివం"

నేర్చుకోవాలనిపించేది. నాటకాల్లో రఘునాని చూసేక నాట్యకళ నేర్చుకోవాలనిపించేది రావు గారి కథలు చదివేక కథలు రాయాలనిపిస్తోంది మామయ్యా! అన్నాడు హరి భూషణరావు

సాంబం మామయ్య నెత్తిమీద సేకు కొట్టేసి నట్లు ఆశ్చర్యం తనే అయిపోయి రెండు క్షణాల పాటు మేనల్లుడివంక మరోపని లేనట్లు చూసి నవ్వి చూసి "ఓరి భడవా! నిన్నటివరకూ గోల్టి కాయలాలు గుంటడివి ఎంతెంత మాటలు నేర్చే నేవ్ అప్పుడే. ఎంతెంత ఆలోచన్లు చేసేస్తున్నావ్ అప్పుడే. అన్నాడు

నిజమే మామా! లోపల ఏవి లేవిటో ఆలో చన్లు గిరగిరా తిరిగిపోతున్నట్లుయి పోతాంది అవన్నీ కాగితంమీద పెట్టకపోతే నాబుర్ర పాడయి పోయేట్లుంది. అలవాటు లేదుకదా అని తటపటా యిస్తున్నా అన్నాడు హరి అనబడే హరిభూషన్ రావు,

"ఒరేయి! నీ మాటలు వింటూంటే నాకు మాలావు అనుమానంగా వుంది. నువ్వు మాచెడ్డ కవివి అయిపోయేట్లున్నావు. ఆ మనస్సులోకి వచ్చిన ఆలోచనల్ని కట్టిపడేసి పేపరుమీదకి ఎక్కించెయ్యి తెల్సిందా! ఏపుట్టలో ఏపాముందో ఎవరు చూసేరు? మనింటి కొచ్చే ఆ రంగారావు యింత గొప్పకథలు రాస్తాడని ఎవరనుకున్నారు? ఏమిటి? వూరికే మరి ఆట్టే సిగ్గుపడక ఆలోచిం చక అమితంగా ఆలోచిస్తే ఆలోచన్లకి పురెక్కు వయి పోయి తెగపోనూ వచ్చు. నరాలు ఆరా అయి పారిపోనూ వచ్చు అవన్నీ — ఏమిటి — ఆ ఆలోచనలన్నీ తేలిపోక మునుపే రాసెయ్యి పత్రికలకి పంపించేసెయ్యి"

సాంబం మామయ్య యిచ్చిన ప్రోత్సాహంతో బెలూన్‌లాగ రాకెట్‌లా హరి అనబడే భూషణ రావు తెల్లకాగితాల కోసం కిరాణా కొట్టువైపు ఎగిరిపోయేడు

హరి భూషణరావుకి యింతటి వూహ ఎట్లా పుట్టిందా అని అతని మిత్రులు ఆశ్చర్య పడవ చ్చును. అర్ధరూపాయి డిటెక్టివ్ నవలలు చద వడం ప్రేమడ్యూయట్లు విన్పించడం సినిమాలు రెండేసిసార్లు చూడటం మొదలైన అతని అభి రుచులు అందరికీ తెల్సినవే అయినా? అటువంటి హరిభూషణరావు కాలేజీబుక్సు కొనడం మానేసి ఆడబ్బులతో నవలల్ని, సినిమాలని పోషించేసు, ఇప్పుడు నేటి నెలపులు రావడంతో ప్రాణానికి డబ్బులు చిక్కక పూర్తిగా మానేసింది. సాంబం మామయ్య మిత్రుడు రంగారావుగారే రావు గారు అప్పు కావాల్సొచ్చినట్లా సాంబం గారింటికి వచ్చి ఓ పావుగంట భూషణంముందు తన స్వంతడబ్బా కొట్టుకుని , సాంబయ్యగారు రాగానే ఆయనతో లోకాభిరామాయణం మాట్లాడి ఆ అప్పుకాస్త జేబులో వేసుకుని వెళ్లిపోతూ వుంటాడు. ఆ రంగారావు విన్న మాటల సంద ర్భంలో తను కథలు అన్నీ రాసేనానిని తన కథకి 30 రూపాయలు తక్కువ కాకుండా యిస్తేవారిని వాళ్లింటో పుస్తు రావు గారి కథలు అనే పుస్తకం తను రాసిందేనని చెప్పేసేడు.

ఆమాట వినగానే హరిభూషణరావుకి తను కూడా కథలు రాయగల్గితే ఎంత బాగుండును— నెలసరి — ఎప్పుడైనా ముప్పయి కావలిస్తే అప్పుడు ఓ కథ రాసేసి, పత్రికాఫీసులో పడేసి ఆ ముప్పయి జేబులో వేసుకుని సినిమా హాలుకి వెళ్ళిపోయి కుషన్ సీట్లో కూర్చుని ప్రేమ డ్యూయట్లు వినేసేవాడు—అన్పించింది.

దానిమీద బాగా ఆలోచించేసరికి యిరా ప్రపంచంలో రాయాలనినవి ఎన్నో రాసేవాళ్ళు లేక అహోరించి పోతున్నాయని తనలాంటి వాళ్ళు బద్ధకంకణులు కాకపోతే దేశానికి మోక్షం లేదనేవరకు కూడా ఆలోచన్లు వెళ్ళిపోయేయి. ఇంక ఆట్టే ఆలోచిస్తే అవన్నీ నిజమే అవున్నా కూడా అని భయంవేసినవాడయి, ఆలోచనా ప్రవాహానికి చిన్న కట్ట వకటి వడేసి ప్రస్తుతం డబ్బుల సంగతి ఎట్లానా అని చింతాగ్రస్థమాన సుండై 'యీజీ చైర్‌కి' అంటుకుని పోయి ఉండగా ఆలోచన్లు లతనికి తెలియకుండా మళ్లీ రెక్కలు విప్పుకుని 'లూ నిక్'ల్లాగ తిరిగి పోసాగేయి. ఇంతలో సాంబం మామయ్య అడు గుల చప్పుడు, ఆజ్ఞ, హరిభూషన్ సాహస కృత్యం మామయ్య ప్రోత్సాహం భూషణ్ ఆదే దోలా అయిపోయి తెల్లకాగితాల కోసం కిరాణా కొట్టువైపు ఎగిరిపోవటం జరిగిపోయాయి.

మరో పావుగంటకల్లా పావుదస్తా తెల్లకా



గంగిరెద్దులు

కె. కేశవరావు

కాలక్షేపం ముందువేసుకుని కలాన్ని పెదవులకు ఆన్చుకుని వంటరిగా చిత్రపటంలోలా గదిలో బల్లముందు కూర్చున్నాడు హరిభూషన్.

తెల్లగా ఎదురుగా ఆహ్వానిస్తోంది అరఠావు కాగితం. కాగితాన్నే చూస్తూ కాస్సేపటికి కలాన్ని దించేడు. 'శ్రీ' అని కాగితంపైన చేతనైనంత గుండ్రంగా రాసి చిన్న నిట్టూర్పు విడిచి, మళ్లీ కలాన్ని పెదవులకు ఆనేడు హరిభూషన్. ఆలోచనలన్నీ ఎటో షికారుకు వెళ్లినట్లుంది, ఎంతసేపటికీ ఒక్క ఆలోచనైనా తిరిగిరాక పోయేటప్పటికి ఇక లాభం లేదని తలుపు దగ్గరగావేసి ఓ సిగరెట్ ముట్టించి పొగ వదుల్తూ ఆ పొగ లోని అందాలు పరిశీలించసాగేడు. ఇంతలో వంటింటిలోంచి అతని అత్తయ్య కేక వెయ్యనే వేసింది—''అన్నం వడ్డించేరా భూషీ'' అంటూ. ఎగిరిపోవటానికి ఆలోచనలేమీ వచ్చి బుర్రలో ఇంకా కూర్చోలేదుగాని మరింకాసేపుంటే వచ్చే వేమోనని దిగులుపడుతూనే సిగరెట్ ఆర్పేసి వంటింటిలోకి వెళ్ళి పీటపైన కూర్చున్నాడు హరిభూషణరావు. విస్తరిలోని పదార్థాలు చూస్తూంటే భావాలు కెరటాలల్లే విరుచుకుని పడిపోతాయేమోగాని అన్నం వదిలి పెడితే అత్తయ్య హాహాకారాలు చేస్తుందని భావాలనే నెమరువేసు కుంటూ భోజనం పూర్తయిందనిపించి వేచేసరికి మనస్సు పెద్ద నైరాశ్యంతో ఖాళీ అయిపోయింది.

ఆవేశంగా కోపం వచ్చేసి వక్కపొడి పటపట లాడిస్తూ అట్లా కిళ్లీకొట్టు వైపు వెళ్ళేసరికి కాలవగట్టున వక్కరగా కూర్చుని రంగారావుగారు ఆలోచనల్లోపోగువేసుకుంటూండటం హరిభూషణ రావు కళ్ళబడింది. అమ్మ దొంగా అనుకుని ఆయన ప్రక్కనే వెళ్ళి కూర్చున్నాడు.

''ఏం నాయనా ! బాగున్నావా'' అని తోఖలాగా మళ్ళీ గాలిలో తేలిపోయి మేఘడు నింపుకుంటున్నాడు రంగారావుగారు.

''మొన్నీ మధ్య పత్రికలో మీ కథొకటి చదివేను. చాలా బాగుంది.'' అన్నాడు హరి.

పొగడ్తకి లొంగని వారెవరు? ఆయన పాపం ఉహాలోకంలో నడుము విరిగేట్టు పడి సంతోషంతో మొహం ధగ ధగ మెరిసిపోతూం డగా, 'చదివేవూ? సెభాష్. అది పదిహేను రోజులు ఆలోచించి మరీ రాసేను. అంతా సోమర్సెట్ మాం పద్ధతిలో నడిపేను—నువ్వు గమనించేవో లేదో'

''ఆయ నెవరో నేనెరగనుగాని కథమాత్రం గొప్పగా నడిపేసేరు.'' అన్నాడు హరిభూషణ రావు ఎలియాస్ హరి.

,'ఏమిటోనయ్యా! నేను ఏది రాసినా అట్లానే అంటారంతాను. నిన్నకూడా ఎవరో అన్నారు — మీరు రాసిన కథొకటి అంతా సొరోయాన్ కథలా వుందని.''

''చిత్రం.''

''మీరు రాసినట్లు మరెవ్వరూ రాయుతేంని నిన్ననే ఎవరో అన్నారు.''

''ఆ! అది తమకింకా గుర్తుందీ! నేనే అన్నాను లెండి.''

''నువ్వేనా ఆ! పెద్దవాడినయిపోతున్నాను కాదూ— ఏమీ గుర్తుండటంలేదు. నిన్న ఎవరో అడిగేరబ్బా.... మీ కథలకి ఎంత డబ్బిస్తారని.. కథకి మూడ్రూపాయిలు అని చెప్పే... కాని ఆ మూడ్రూపాయిలు ఎప్పటిమాట.... పదేళ్ళ కితం సంగతి....ఇప్పుడు రాసే అలవాటు పోయిందిగాని రాస్తే నలభయి కూడా ఇస్తారు....! అబ్బో ఆరోజుల్లో మా కథలు చదవడానికి జనం ఎట్లా కూర్చునేవారను కున్నావు.... తెలుగు సినిమాహాలు ముందున్నట్లు క్యూ లు.... ఒకటే 'క్యూ'లు....'

కథకి నలభయి రూపాయిలే ! రావు గారి మాటలు మరింకేమీ చెవిన పడలేదు హరి భూషణ రావుకి చెవుల్లో గల్ గల్‌మని పకటో రూపాయలమోత.

తిన్నగా యింటికివెళ్ళి బల్లముందు కూర్చు న్నాడు మళ్ళీ హరిభూషణరావు కొత్త అరఠావు తీసుకొని పేజీకి కుడివైపు పెద్ద అక్షరాలతో 'హరిభూషన్' అని అతి గుండ్రంగా శ్రద్ధగా చెక్కేడు.

పేరు చెక్కేసి ఆలోచనకోసం అటుయిటు



పది, పందానికి !

కే. కే. మూర్తి

చూస్తుంటే ఒక బ్రహ్మాండమైన ఆలోచన వచ్చి మెదడును కొట్టుకుని అంటిపట్టుకుని కొరకసాగింది. అదీసంగతి అనుకొని యిన్స్పిరేషన్ కోసం అలమారలోని ఒక కథలపుస్తకం అందుకున్నాడు ఆ అందిన కథలుపుస్తకం అట్టవూడిపోయిన ఒక కథలపుస్తకం.

అందులోని పేజీలు త్రిప్పి ఒక కథదగ్గర ఆగి పూర్తిగా చదివేసేడు. ఆహా! ఎంత గొప్పగా రాసేడీ రచయిత. అన్నీ తన భావాలే! తను యిందాకటినుంచి ఆలోచిస్తున్నవే! ఆ పుస్తకం బోర్లా పడేసేముందు మొదటిపేరా మళ్ళీ ఓసారి చూసి తననుకున్న కథని ప్రారంభంచేసేడు. హరి లేక హరిభూషణరావు.

మొదటి పేరా రాసేసరికి మెదడు వేడెక్కి కుత కుత లాడి పోసాగింది. ఒళ్ళంతా జ్వరం. వెచ్చగావుంది. మనస్సుమాత్రం సంతోషాన్ని పట్ట లేకుండా వూగిపోతోంది. కథాప్రారంభం జరిగిపోయింది. సెభాస్! కొంచెంపేర్లుమాత్రం బాగా ఆలోచించాలి. చకచకా రాసెయ్యాలి.

రావు గారిలాంటి వాళ్ళకి కథ ఆలోచించడానికి పదిహేను రోజులు పట్టచ్చుగాని ఆలోచిస్తే రాసెయ్యడానికి అరగంటే పట్టవచ్చు. కాని తనిప్పేళనే కథా ప్రారంభించింది. అట్టే వర్ణనలతో గ్రంథ విస్తరణ చేస్తే పాఠకులు విసుగుకోవచ్చునని 8 పేజీలలోనే కథని సంగ్రహంగా యిమిడ్చి నిర్ణయించుకొని బోర్లపడ్డ పుస్తకాన్ని యిన్స్పిరేషన్ కోసం ఎదురుగా పెట్టుకుని చకచకా రాసెయ్యసాగాడు. హరిభూషణరావు.

గంటలో పూర్తయిపోయింది కథ. పూర్తిచేసిన కథని మరోసారి చూసుకుని జారిపోయిన వత్తులను, దీర్ఘాలను, ఎక్కడివక్కడ పెట్టేసి, తన చిరునామా రచన క్రింద రాసేసి దీర్ఘమైన నిట్టూర్పును విడిచి సంతోష సూచకంగా మూడు సిగరెట్లు ఏక బిగిని పీల్చేసేడు, హరి ఎలియాస్ హరిభూషణరావు.

ఆ తర్వాత రంగారావు అనే రావు గారిని వేటాడిపట్టుకుని తన రచన చదివి వినిపించేసేడు హరి భూషణరావు, విన్పించి.

"బాగుందా?" అని అడిగేడు.

!'చాలా బాగుంది నువ్వు మొదట్లోనే యింత చక్కటి భాషతో యింత గొప్ప కథని రాసేవంటే నాకు చాలా గర్వంగావుంది. వూల్లోపత్రిక ఉంది చూడు తీసికొనివెళ్ళి సంపాదకుడిగారి కిచ్చెయ్యి, తప్పక వేస్తాడు. అన్నారు రంగారావుగారు

"వారిని నేనెరగను ఈసారికి మీచేతికిస్తే మీరే వారికిచ్చి వేయించండి. ఈసారికిమాత్రం మీరిసాయం చేసి పెట్టండి. రచన అచ్చయితే అందులో సగం డబ్బు మీరే తీసుకోండి"

సరే అట్లాగేలే మళ్ళీనాకు రేపుసాయంత్రము కన్పించు ఏసంగతీ చెబుతాను

ఆరాత్రి — సంపాదకుడికి లేఖలపై లేఖలు వచ్చి పడి పోతున్నాయి. అయ్యా మీ పత్రికనిండా యీయన కథలే వెయ్యండి యింకెవ్వరివీ వెయ్యద్దు అని —

ఈ రచయితకు 50 రూపాయలైనా యిచ్చి కథలు కొనండి. వదలవద్దు. అని యీయన ఫోటో వేయించండి అని వూళ్ళో గ్రంథాలయంలో జనం ఆతృతికకోసం క్యూలూ నిలబడివున్నారు కాలేజిలో అమ్మాయిలు ఒళ్ళో పత్రికలు దాచుకుని లెక్చరర్ చెప్పేది వినకుండా తన కథలు చదువుకుని మురిసి పోతున్నారు.

ఇట్టే తెల్లారిపోయింది. కాని అట్టే సాయంత్రమాత్రం అయ్యిందికాదు. అప్పనంటె. వూరుకుంటాడా హరిభూషణరావు అంద కీ సాయంత్రంకూడా అయ్యింది. అతను ఆఘమేఘాలమీద కాలపపట్టుకు వెళ్ళగా వెళ్ళేప "విశ్వయాత్రి వ్యంగ్యభంగి " ఆయనే ఏమ రాస్తున్నాడు.

" హైన్మన్ అనే పబ్లిషింగు హౌస్ వుంది తెలుసా " అన్నాడు.

నాకథ ఏసంచికలో వేస్తున్నారు? అన్నాడు హరిభూషణరావు

ఆ హైన్మన్ వాళ్ళు చాలా పెద్ద పెద్ద రచయిత పుస్తకాలే అచ్చువేస్తారు తెలుసా? అన్నాడాయన.

అది సరేగాని నా రచన —?

ఈసారి కథ రాసేటప్పుడు ఎవ్వరిదో అనామకుడిది ఎత్తెయ్యిగాని హెమింగ్వే కథలు ఎత్తెయ్యకు చాలా ప్రమాదం. పత్రికాఫీసుకి వెడితే నన్ను మొహం వాచేట్లు చీవాట్లు వేసి పంపించేరు.

హరిభూషణరావు ప్రతిమలాగ వక్కక్షణం పాటు బిగుసుకుపోయి తెప్పరిల్లి నోరు మెదపబోయేసరికి—

'ఇంకెప్పుడూ యిట్లాంటి పనులు చెయ్యకు అంటూ వెళ్ళిపోయారు రంగారావు అనే రావు గారు.

అదేమిటి — అంతా పేర్లతోసహా ఆలోచించి మార్చేసి రాసేస్తే ఆకథ హెమింగువేది అయిపోవడ మేమిటి?

ఆశ్చర్యంతోనే యింటికెళ్ళి సావధానంగా తనకి ఇన్స్పిరేషన్ యిచ్చిన పుస్తకం ఎవరిదోనని చూసేడు హరి అనబడే హరిభూషణరావు ఆశ్చర్యం! పుస్తకం! — రావుగారి కథల పుస్తకమే!!

వెంటనే ఓ గొప్ప ఆలోచనవచ్చి హరిభూషణరావు మెదడుని పట్టుకుంది. పట్టుకుని కొరకసాగింది. ఆ ఆలోచన పోకుండా కలం కోసం అటుయిటు పరుగెత్తసాగేడు. కాబోయే రచయిత హరి ఎలియస్ హరిభూషణరావు.